క్లుప్తంగా

ఎమ్మెల్యే పరామర్శ

గూడూరు: మండలంలోని మట్టెవాడలో రెండు రోజుల క్రితం ట్రాక్టర్ ఢీకొట్టిన ఘటనలో బాలుడు వాసం వర్షిత్‌కుమార్ మృతిచెందగా, మరో బాలుడు అర్రెం నవదీప్ గాయపడిన విషయం తెలిసిందే. గురువారం ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ వర్షిత్ కుటుంబాన్ని పరామర్శించి తల్లిదండ్రులకు ఓదార్చారు. ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. గాయపడిన బాలుడి తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. జెడ్పీ కో ఆప్షన్ ఖాసీం, లక్ష్మణ్‌రావు, సంధ్య, సూర్యనారాయణ, మురళీధర్‌రెడ్డి, యాకూపాష పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి



మహబూబాబాద్ అర్బన్: అనంతారం వార్డు అభివృద్ధికి స్థానిక ప్రజలు సహకరించాలని వార్డు కౌన్సిలర్ కోడి నాగలక్ష్మీశ్రీనివాస్ కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు అనంతారంలో బండి శ్రీరాంరెడ్డి, మాజీ సర్పంచ్ కుమారుడు బండి నవీన్‌రెడ్డి, గార్లపాటి సృజన కృష్ణారెడ్డిల కూతురు అనితారెడ్డి సహకారంతో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారిని వార్డు ప్రజలు, కౌన్సిలర్ సన్మానించి సత్కరించారు. విజయ్‌కుమార్, ప్రభాకర్, రాజయ్య, శేషారెడ్డి, ఉపేందర్, శ్రీనివాస్, వీరూనాయక్, సత్యనారాయణ, రామానందం, వెంకన్న పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

కురవి: మండల కేంద్రంలో నిర్వహించబోయే బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన నిర్వహణ కమిటీని ఎన్నుకున్నారు. బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో 15 మందితో బొడ్రాయి నిర్వహణ కమిటీని ఎన్నుకున్నట్లు సభ్యులు గురువారం తెలిపారు. సర్పంచ్ నూతక్కి పద్మ నర్సింహారావు, ఉప సర్పంచ్ సంగెం భరత్, ఎంపీటీసీ చిన్నం భాస్కర్, మాజీ సర్పంచ్ బానోత్ తుకారంనాయక్, మాజీ ఆలయ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాస్, టీఆర్ఎస్ నుంచి మేక నాగిరెడ్డి, దైదభద్రయ్య, బాదె నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నుంచి వద్దుల మహేందర్‌రెడ్డి, నారాయణ రాజేందర్‌కుమార్, టీఆర్ఎస్ వార్డు సభ్యుడు నూతక్కి సాంబశివరావు, కాంగ్రెస్ వార్డు సభ్యుడు బాలగాని శ్రీనివాస్, సీపీఐ, సీపీఎం, బీజేపీల నుంచి కర్నం రాజన్న, ఆమెడ నాగయ్య, శ్రీరామోజు నాగరాజులను ఎన్నుకున్నారు.

బలగం సినిమా ప్రదర్శన



పెద్దవంగర: తెలంగాణ ప్రజల జీవన విధానం, రక్త సంబంధానికి అద్దంపట్టే సినిమా 'బలగం' అని చిన్నవంగర ఎంపీటీసీ మెట్టు సౌజన్యనగేష్ అన్నారు. గురువారం చిన్నవంగరలో ఎంపీటీసీ మెట్టు సౌజన్యనగేష్‌తో పాటు యాసారపు కృష్ణమహేశ్వరి సాకరంతో ప్రొజెక్టర్ ద్వారా చిత్రాన్ని ప్రదర్శించారు.

గొర్రెల పంపిణీకి కసరత్తు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో రెండో విడత గొర్రెల పంపిణీపై గురువారం పశువైద్యాధికారులు కసరత్తు చేపట్టారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారులు కృష్ణమూర్తి, ఎం.రమేష్ గ్రామంలోని గొర్రెల, మేకల పెంపకందారులకు రెండో విడత గొర్రెల పథకంపై అవగాహన కల్పించారు. రెండో విడత గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా గొర్రెల యూనిట్ విలువ రూ.1,75,000 కేటాయించినట్లు వివరించారు. ఇందులో రూ.1,31,250 ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ కాగా, లబ్ధిదారుని వాటా 25 శాతం చెల్లించాలని సూచించారు. ప్రతి లబ్ధిదారుడికి 20 గొర్రెలు, ఒక పొట్టేలు యూనిట్‌గా అందించనున్నట్లు చెప్పారు. లబ్ధిదారుడి వాటా డబ్బులను ఆర్‌టీజీఎస్ ద్వారా ప్రతి లబ్ధిదారుడికి కేటాయించిన విరుచవల్ ఐడీ కింద జిల్లా కలెక్టర్ ఖాతాలో జమచేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలకు ఒక సంవత్సరం పాటు ఇన్సూరెన్స్ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నూర్జహాన్ సత్తార్, వైస్ ఎంపీపీ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు

గార్ల: మండలంలోని కోట్యానాయక్‌తండా గ్రామ సమీపంలోని తెట్లకుంటలో గత 4 రోజులుగా జేసీబీ, ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని సర్పంచ్ శ్రీను గురువారం తెలిపారు. కోట్యానాయక్‌తండాకు చెందిన ఇద్దరు వ్యక్తులు జేసీబీ తీసుకొచ్చి తెట్లకుంట నుంచి మట్టి తోలకాలు చేపట్టి ట్రాక్టర్ ఒక్కంటికి రూ.500 చొప్పున విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. ఇదే విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని సర్పంచ్ తెలిపారు. ఇదే విషయంపై తహసీల్దార్ రామును సాక్షి వివరణ కోరగా చెరువుల్లో, కుంటల్లో ఆర్డీఓ అనుమతి తీసుకున్న అనంతరం మట్టి తవ్వకాలు చేపట్టాలని, అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



మహబూబాబాద్: ముస్లింలకు కానుకను అందజేస్తున్న ఎమ్మెల్యే

మహబూబాబాద్: మతాల, కులాల మధ్య చిచ్చు పెట్టే బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని, ముస్లిం సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పిలుపునిచ్చారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం నిరుపేద ముస్లింలకు రంజాన్ గిఫ్ట్ ప్యాక్‌లను ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అందజేసి, మాట్లాడారు. గత పాలకులు ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే ఉపయోగించుకున్నారని బీఆర్ఎస్ ప్రభుత్వంలో న్యాయం జరిగిందన్నారు. అన్ని మతాల సారాంశం ఒక్కటేనని అందరూ కలిసి మెలిసి జీవించాలని పిలుపునిచ్చారు. మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలతో పాటు షాదిముబారక్ లాంటి పథకాలతో అనేక కార్యక్రమాలు చేపట్టడంతో పాటు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేటప్పుడు ఆలోచించి వేయాలని సూచించారు. ముస్లింలు తమ సమస్య తెలియజేస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బీజేపీ ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరలు పెంచి నిరుపేదలపై భారం మోపిందని ఆరోపించారు. ఆర్డీఓ కొముురయ్య, తహసీల్దార్ నాగభవాని, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహ్మద్‌ఫరీద్, కమిషనర్ ప్రసన్నరాణి, మార్నేని వెంకన్న, మహబూబ్‌పాషా, ఖలీల్, రవి, రాజు, శంకర్, సలీం, ఆదిల్, ఇబ్రహీం, జాని, షకిల్, సర్వర్, అసద్ పాల్గొన్నారు.

రంజాన్ ఏర్పాట్లపై సమావేశం

డోర్నకల్: పట్టణంలో నిర్వహించే రంజాన్ వేడుకలపై గురువారం స్థానిక ముస్లిం మత పెద్దలతో మున్సిపల్ కమిషనర్ సమావేశమయ్యారు. మున్సిపల్ కార్యాలయంలో రంజాన్ ప్రార్థనల కోసం ఈద్గాతో పాటు పరిసరాలను శుభ్రపరుస్తూ పారిశుద్ధ్య పనులు చేపట్టడం, ప్రార్థనల కోసం ఏర్పాట్లు, ఖబ్రస్తాన్‌ను శుభ్రపర్చడంపై చర్చించారు. కేశబోయిన కోటిలింగం తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



మాట్లాడుతున్న జనార్ధనాచారి



తొర్రూరులో..

మరిపెడ/గూడూరు/గార్ల/తొర్రూరు/కురవి: మరిపెడ జెడ్పీ హైస్కూల్‌లో టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనాచారి మాట్లాడారు. ఐక్య ఉద్యమాలతోనే ఉపాధ్యాయ అభ్యున్నతి, సమస్యల పరిష్కారం సాధ్యమన్నారు. మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు గోవర్ధన్, ప్రభాకర్, హెచ్‌ఎం నాగరాజు, మంగు, శ్యామ్, ఐలయ్య, సారయ్య, రాజు, వీరేందర్, శోభ, రమేష్, మధుకర్, రాంబాబు, షమీమ్, సుల్తానా తదితరులు పాల్గొన్నారు. గూడూరులో బత్తుల శ్రీనివాస్, తేజావత్ రవీందర్, కాక నర్సయ్య, స్వామినాథన్, రాజు పాల్గొన్నారు. గార్లలో ఆర్‌వీ ప్రసాదరావు, జిల్లా కార్యదర్శులు భద్రునాయక్, మంగయ్య, సుందర్ కుమార్, సుజాత, లక్ష్మీదేవి పాల్గొన్నారు. తొర్రూరులో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి భిక్షపతి, మండల అధ్యక్షుడు రమేష్, యాకూబ్, రంజిత్, లలిత, నరసింహ పాల్గొన్నారు. సీరోలు, కురవి మండలాల్లో షేక్ యాకూబ్, మంజుల, పసాద్, శంకర్, బాలునాయక్, ఎండీ షహీన్‌అఫ్సర్, పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారించాలి



వృథాగా పోతున్న నీరు

గార్ల: గార్లలోని పుట్టకోట, బెస్తబజారులో గత వారం రోజుల నుంచి మిషన్ భగీరథ పైప్‌లైన్ మాటిమాటికి పైప్‌లైన్ లీకేజీల వలన ఇళ్లలో కుళాయిలు ద్వారా నీటి సరఫరా కావడంలేదు. దీంతో ప్రజలు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో గార్ల రక్షిత మంచినీటి పథకం ద్వారా ప్రజలకు సరిపడా నీరు వచ్చేదని, మిషన్ భగీరథ పైపులైన్ ఏర్పాటు వల్లనే, తాగునీటి ఎద్దడి ఏర్పడిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తాగునీటి ఎద్దడిని నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

'నిరుద్యోగ మార్చ్' వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



కురవి: వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

కురవి: ఏప్రిల్ 15న హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు నిర్వహించే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్, మండల అధ్యక్షుడు శ్రీరామోజు నాగరాజు పిలుపునిచ్చారు. గురువారం కురవిలో నిరుద్యోగ మార్చ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కొణతం పెంటయ్య, గంధసిరి మధుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం: టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నాపత్రాల లీకేజీపై ఈనెల 15న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ఛలో వరంగల్ నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి, యువతి, యువకులు, విద్యార్థులు తరలిరావాలని బీజేపీ మండల కార్యదర్శి గాంతి వెంకట్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

'కంటి వెలుగు'తో నేత్ర సమస్యలు దూరం

జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈసందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు మాట్లాడుతూ.. కంటి వెలుగుతో నేత్ర సమస్యలు దూరం చేసుకునే అవకాశం కలిగిందని అన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



తొర్రూరు: పరిశీలిస్తున్న డీపీఎంఓ వనాకర్‌రెడ్డి

ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ పోలీసులు



చికిత్స పొందుతున్న సౌందర్య పక్కన ట్రాఫిక్ కానిస్టేబుల్ భాస్కర్

మహబూబాబాద్ రూరల్: ప్రమాదవశాత్తు రోడ్డుపై పడిపోయి గాయపడిన మహిళకు సకాలంలో చికిత్స ఇప్పించి మహబూబాబాద్ ట్రాఫిక్ పోలీసులు ఆమె ప్రాణాలను కాపాడారు. వివరాల్లోకి వెళితే.. జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్ ఎదుట గురువారం లకావత్ సౌందర్య అనే మహిళ శ్రీనివాస క్లాత్‌స్టోర్ నుంచి రైల్వే స్టేషన్‌కు ద్విచక్ర వాహనంపై వస్తుంది. పోస్టాఫీస్ ప్రాంతానికి రాగానే ఆమె కళ్లు తిరిగి వాహనంపై నుంచి కిందపడిపోయింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బి.భాస్కర్, హోంగార్డు పాష హుటాహుటినా ఆటోలో సౌందర్యను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. సదరు మహిళకు గాయమైన సమయంలో సకాలంలో స్పందించి ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించిన కానిస్టేబుల్ భాస్కర్, హోంగార్డు పాష ను ఉన్నతాధికారులు అభినందించారు.

విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు నేటి ఆధునిక కాలంలో పోటీతత్వం అలవర్చుకుని అన్ని రంగాల్లో ముందుండాలని నలంద విద్యాసంస్థల కరస్పాండెంట్ డాక్టర్ డోలి సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాలల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడారు. జిల్లాస్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ప్రథమ బహుమతి రూ.వెయ్యి, ద్వితీయ బహుమతి రూ.516, తృతీయ బహుమతి రూ.316, వ్యాసరచన, ఉపన్యాస పోటీలకు వేర్వేరుగా బహుమతులను అందజేస్తారన్నారు. బహుమతులను అంబేడ్కర్ జయంతి సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ అందజేస్తారని తెలిపారు. ప్రిన్సిపాల్ కృష్ణప్రసాద్, ప్రభాకర్ పాల్గొన్నారు.

చిరు ధాన్యాల్లో పోషకాలెన్నో..

పెద్దవంగర: చిరు ధాన్యాల్లో ఎన్నో పోషకాలు ఉంటాయని సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి, లక్ష్యం స్వచ్ఛంద సంస్థ సీఈఓ లత అన్నారు. మండలంలోని చిట్యాలలో చిరుధాన్యాల ఉత్పత్తిలో రాగి లడ్డు, రాగి కేక్ తయారీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రస్తుత యాంత్రిక జీవనంలో అనేక అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న నేపథ్యంలో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చిరు ధాన్యాలను మనం రోజు తీసుకునే ఆహారంలో చేర్చుకోవాలని అన్నారు. మండలంలోని చిట్యాల, వడ్డెకొత్తపల్లి, పెద్దవంగర మండల కేంద్రంలో చిరు ధాన్యాలతో పలు రకాల తినుబండారాలు తయారీ విధానాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

డివైడర్‌ను ఢీకొట్టిన లారీ

మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రం నుంచి సాలార్‌తండా మీదుగా మొగిలిచర్ల గ్రామానికి వెళ్లే మార్గంలోని డివైడర్ ప్రాంతంలో ఎలాంటి ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధానంగా లారీలే ప్రమాదాలకు గురవుతుండడం గమనార్హం. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి ధాన్యం, మొక్కజొన్నల బస్తాలతో వెళ్తున్న ఓ లారీ డివైడర్‌ను ఢీ కొని దానిమీదుగా కొంతదూరం వరకు వెళ్లిపోయి ఆగింది. లారీ బోల్తా పడకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. గురువారం తెల్లవారాక సంబంధిత యజమానులు మరో లారీ తెప్పించి అందులో బస్తాలను తరలించారు. హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరారు.

ప్రజలతో మమేకమైన జీవనం నాది

- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్



ఎమ్మెల్యే, ఎంపీని సన్మానిస్తున్న కార్యకర్తలు

దంతాలపల్లి: నియోజకవర్గ ప్రజలకోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం నుంచి ప్రజలకు వచ్చిన పథకాలు అందిస్తూ.. జనాలతో మమేకమయ్యే జీవనం తనదని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ మానుకోట జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ కవితతో కలిసి ఆయన పాల్గొని, మాట్లాడారు. 2014 సంవత్సరం ముందు మండలంలో తారు రోడ్లు లేవని తాను గెలిచాకనే తారురోడ్లు వేసి మండలాన్ని అభివృద్ధి చేశానని రెడ్యానాయక్ అన్నారు. దంతాలపల్లిని మండలంగా ఏర్పాటు చేయించి, ప్రత్యేక గుర్తింపునిచ్చానని తెలిపారు. రైతును రాజును చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న తమ పార్టీకి తప్ప మరెవరికీ ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కార్యక్రమంలో మానుకోట జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ పురాణం సతీష్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు నూకల వెంకటేశ్వరరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ధర్మారపు వేణు, ఎంపీపీ ఒలాద్రి ఉమ, సహకార సంఘం చైర్మన్ సంపెట రాము, మల్లారెడ్డి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేయాలి



గూడూరులో పోస్టర్లు ఆవిష్కరించిన నాయకులు

గూడూరు: ప్రభుత్వం వెంటనే సీపీఎస్ రద్దు చేయాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోనబోయిన రవిచంద్ర డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం టీఎస్ సీపీఎస్‌ఈయూ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు రావాల్సిన పెన్షన్ భిక్ష కాదు, ఇది రాజ్యాంగం ప్రసాదించిన హక్కు అన్నారు. ఏప్రిల్ 16న మానుకోట ప్రభుత్వ ఆస్పత్రి నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసందర్భంగా ర్యాలీ పోస్టర్లను ఆవిష్కరించారు. శ్రీనివాస్, మల్లేషం, ఆదినారాయణ, కాక నర్సయ్య, మమత, షహనాబి పాల్గొన్నారు.

పాత పెన్షన్ అమలయ్యే వరకు ఉద్యమం

బయ్యారం: ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలయ్యే వరకు టీఎస్ సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమిస్తామని ఆ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య శ్రీకాంత్ నాయక్ అన్నారు. గురువారం బయ్యారంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, రవీందర్, కరుణ్‌సింగ్, శ్రీను, సురేష్, నాగేశ్వరరావు, రంగన్న, వీరు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని విజయవంతం చేయాలి

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న పెన్షన్ కాన్స్టిట్యూషన్ ర్యాలీని విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు పూసపాటి నాగమూని పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని పలు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకుల మద్దతు కోరుతూ గురువారం టీఎస్‌సీపీఎస్‌ఈయూ నాయకులు కలిసి వినతి పత్రాలను అందజేశారు. రవి, వీరన్న, అశోక్, రఫీక్, ప్రతాప్, శంకర్, శేఖర్, రవీందర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం..

బియ్యం అందజేత

కేసముద్రం: మండలంలోని బేరువాడ గ్రామానికి చెందిన బాణాల రామాచారి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ మేరకు గురువారం బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నేత, గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ పరామర్శించి, అర క్వింటా బియ్యం అందజేశారు. దామరకొండ ప్రవీణ్‌కుమార్, సర్పంచ్ సాంబయ్య, రాజేందర్, లక్ష్మీనారాయణ, రామ్మూర్తి, రాములు పాల్గొన్నారు.

బియ్యం వితరణ

బయ్యారం: అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని గంధంపల్లిలో నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమానికి ఇల్లందుకు చెందిన మణి ఆస్పత్రి యజమాని బచ్చలకూరి కరుణాకర్ క్వింటా బియ్యం అందజేశారు.

లోడి సంస్థ ఆధ్వర్యంలో..

మహబూబాబాద్ అర్బన్: లోడీ సంస్థ ఆధ్వర్యంలో చాయ్‌సంస్థ సహకారంతో మానుకోట మండలంలోని సుమారు 40 మంది దివ్యాంగులకు నిత్యావసర సరుకులు, నలుగురు దివ్యాంగులకు వీల్‌చైర్లను లోడీ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఫాదర్ విజయ్‌పాల్‌రెడ్డి గురువారం అందజేశారు. కార్యక్రమంలో కుసుమ సురేష్, మురళి పాల్గొన్నారు.

కేసు నమోదు

నెల్లికుదురు: మండల కేంద్రంలోని పట్టా భూమిలో సీపీఎం జెండాలు నాటిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు. మండల కేంద్రంలోని రత్నపురం యాకయ్యకు చెందిన పట్టాభూమి సర్వేనంబర్ 111లో సీపీఎంకు చెందిన పెరుమాండ్ల తిలక్ బాబు, ఇస్సంపెల్లి సైదులు, పెరుమాండ్ల పుల్లయ్య, బొల్లం ఎల్లయ్యతో పాటు మరి కొంతమంది జెండాలు నాటుతున్నట్లు యాకయ్య ఫిర్యాదు చేశాడని తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ప్రారంభమైన సీఐటీయూ పాదయాత్ర

బయ్యారం: సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం సామాజిక న్యాయం పాదయాత్రను బయ్యారం నుంచి ప్రారంభించారు. బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుంట ఉపేందర్ పాదయాత్రను ప్రారంభించారు. అనంతరం పాదయాత్ర మహబూబాబాద్ వైపు కొనసాగింది. కార్యక్రమంలో నాయకులు రాజన్న, శ్రీనివాస్, వెంకన్న, మల్లికాంబ, ఉపేంద్ర, చంటి పాల్గొన్నారు.

బహుజన బంధువు మహమ్మద్‌గౌస్

కేసముద్రం: ఎంసీపీఐ(యూ) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌గౌస్ ద్వితీయ వర్ధంతి సభ వాల్‌పోస్టర్లను గురువారం మండల కేంద్రంలో నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ.. బహుజన బంధువు, పీడిత వర్గాల ఆశాజ్యోతి మహమ్మద్‌గౌస్ స్థూప ఆవిష్కరణ– ద్వితీయ వర్ధంతి సభ ఈనెల 19న వరంగల్ జిల్లా కొత్తూరులో జరగనుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జాటోత్‌బిచ్చానాయక్, దయ్యాల కుమార్, శంకర్, భూగులయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జాతర విజయవంతంపై కృతజ్ఞతలు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం తానంచర్ల శివారు పాలేరు వాగు ఒడ్డున గంగభవాని జాతరకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేసినందుకు ఆలయ ధర్మకర్త రామసహాయం సత్యనారాయణరెడ్డి భక్తులకు, పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఆలయ స్థలదాత, వంశపరంపర ధర్మకర్త రామసహాయం రంగారెడ్డి, ఆలయ అభివృద్ధికి కృషి చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోతు కవిత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గుడిపుడి నవీన్, జాతర విజయవంతానికి సహకరించిన స్థానిక సర్పంచ్ శ్వేతముఖేష్, పోలీస్ శాఖ, మిషన్ భగీరథ, వైద్య సిబ్బందికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

జార్జిరెడ్డి స్ఫూర్తితో విద్యార్థులు పోరాడాలి

మరిపెడ: జార్జిరెడ్డి స్ఫూర్తితో విద్యార్థులు సమస్యలపై పోరాడాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సంతోష్ పిలుపునిచ్చారు. జార్జిరెడ్డి వర్ధంతి సభ మరిపెడలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విప్లవ విద్యార్థి ఉద్యమాల స్ఫూర్తి ప్రధాత ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, దిలీప్, పాషా, వెంకటేష్, బాలు, వంశీ, ప్రదీప్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

బయ్యారం: ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం చీమపాడులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా జరిగిన అగ్నిప్రమాద ఘటనకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని వెంకట్రాంపురంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాదంలో మరణించిన వారికి కోటి రూపాయలతో పాటు ప్రభుత్వ ఉద్యోగం, గాయపడిన వారికి రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. సమావేశంలో నాయకులు వెంకన్న, వెంకటనర్సు, మురళి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఎన్నిక



కమలాకర్

కురవి: సీరోలు మండల బీఎస్పీ అధ్యక్షుడిగా మండడి కమలాకర్‌ను ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తగరం నాగన్న గురువారం తెలిపారు. మండడి కమలాకర్ ఉస్మానియా యూనివర్సిటీలో అనేక విద్యార్థి పోరాటాల్లో పాల్గొనడం జరిగిందని, బీఎస్పీ ఎదుగుదలకు కృషి చేస్తాడనే నమ్మకం ఉందని పేర్కొన్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు

డోర్నకల్: తన భూమిని ఆక్రమించి దౌర్జన్యం చేస్తున్నారంటూ బాధితుడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. అమ్మపాలెం గ్రామానికి చెందిన వల్లభినేని శ్రీనివాసరావు తన 1.11 ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన రవికుమార్ ఆక్రమించుకున్నాడని ఆరోపిస్తూ కలెక్టర్‌కు గురువారం ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు విలేకరులతో మాట్లాడుతూ.. తన భూమిని ఆక్రమించుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అధికారులు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరారు.

కాంగ్రెస్ మండల కమిటీ ఎన్నిక

పెద్దవంగర: మండల కేంద్రంలో గురువారం మండల కాంగ్రెస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షుడిగా రంగు మురళి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అనపురం శ్రీనివాస్, కోశాధికారిగా ఇస్లావత్ రవి, ప్రధాన కార్యదర్శులుగా పొడిశెట్టి సైదులు, ఓరుగంటి సతీష్, వేముల యాకయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహిళ అధ్యక్షురాలిగా చిలుక దేవేంద్ర, ముసుకు కవిత, మడిపెద్ది మల్లమ్మ, బీసీ సెల్ అధ్యక్షుడిగా దాసరి శ్రీనివాస్, ఎస్టీసెల్ అధ్యక్షుడిగా బానోతు సీతారాం నాయక్, మైనార్టీ సెల్ ఎండీ జాన్, కిసాన్ సెల్ కాలేరు కరుణాకర్, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా ఈదురు సైదులు నియమితులయ్యారు. కమిటీ సభ్యులుగా బోడెపల్లి సందీప్, కందుల యాకయ్య, వెలిశాల శ్యామ్, కన్నె సతీష్, రంగు అశోక్, జలగం రమేష్, సుదగాని రాంబాబు, మురళి, లచ్చిరామ్, జమ్మిచెట్టు వెంకన్న, సాంబయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎస్.కె. అన్వర్, (S.R) : 7997958185
ఎం. మురళి, (S.R) (తొర్రూరు) : 7680822646